బ్రతకలేక బడిపంతులు

గొల్లపూడి మారుతీరావు

పెద్ద సంసారం, చిన్న బ్రతుకు, చాలీచాలని జీతాలు, విద్యార్థుల హేళనలు, వాళ్ళ తల్లిదండ్రుల దబాయింపులు, ఓపికలేని శరీరం, ఓపిక తెచ్చుకుని అరవవలసిన అవసరం, గౌరవ శూన్యత, ఏమీ చెయ్యలేని అసహాయత–ఒక్కమాటలో చెప్పాలంటే 'బ్రతకలేక బడిపంతులు.'

టీచర్ల గురించి అందరూ ఈ విధంగా అనుకోడమే కాకుండా, చాలామంది టీచర్లు కూడా ఇట్లాగే అనుకుంటారు.

ఇందుకు పూర్తి వ్యతిరేకం ప్రభాకర్ వుద్దేశాలు. తను కూడా ఒక టీచరే అయినా, ఇవేవీ ఒప్పుకోడు.

'మనదేశంలో చాలీచాలని జీతాలు ఒక్క టీచర్లకే కాదు, నూటికి తొంభై తొమ్మిదిమంది చాలీచాలని జీతాల్తోనే గడుపుతున్నారు. ఇక గౌరవం విషయం అంటారా! మొగుడు 'ముండ' అంటె, ప్రక్కింటావిడకూడా 'ముండ' అందిట! మనమే 'మేము గౌరవహీనులం, మాది దరిద్రపు బ్రతుకు' అంటూంటే, మిగతావాళ్ళు కూడా అట్లా అనడంలో ఆశ్చర్యమేముంది!' అంటాడు తోటి టీచర్లతో.

టీచర్లు అందరూ బలహీనులు కారనికూడా వాదిస్తాడు. అందుకు నిదర్శనంగా కండలు తిరిగిన తన శరీరాన్ని చూపిస్తాడు.

కాని ప్రభాకర్ వుద్దేశాలతో ఏ టీచరూ ఏకీభవించడు. రెండేళ్ళ నుంచీ టీచర్‌గా పనిచేస్తున్నా టీచర్ వృత్తి గురించి ఇంతగొప్పగా చెప్తాడేమిటి? ఇంకా ఢక్కామొక్కీలు తినలేదు పాపం! ఒకసారి అనుభవం అయితే, అప్పుడు తెలిసొస్తుంది' అనుకునేవారు.

* ♦ *

ఆంధ్రదేశంలో విద్యార్థుల అలరికి పేరు ప్రఖ్యాతులు పొందిన ఒక పెద్ద గ్రామంలో హైస్కూలు. ఆ స్కూలుకి బదిలీమీద వచ్చాడు ప్రభాకర్.

వెంటనే యిల్లు దొరకడం కష్టం కాబట్టి ప్రస్తుతానికి తనింట్లోనే వుండమని ఆహ్వానించాడు, అదే స్కూల్లో సైన్స్ టీచర్‌గా వుంటున్న రామనాథం మాస్టారు. 'థాంక్స్' చెప్పి ఆయన ఇంట్లోనే దిగాడు ప్రభాకర్, తరువాత నెమ్మదిగా ఇంకో ఇలు చూసుకోవచ్చని.

ప్రభాకర్‌ని చూసిన విద్యార్థులు మొదటిరోజే ఆశ్చర్యపోయారు! 'అరె బాప్‌రే! కండలు తిరిగి ఎట్లా వున్నాడో!' అనుకున్నారు.

ప్రతి స్కూల్లోను విద్యార్థులు ఉపాధ్యాయులకి 'నిక్‌నేమ్స్' పెట్టడం సహజం. నిక్‌నేమ్ తప్పించుకున్న మాస్టారు ఆంధ్ర చరిత్ర లోనే లేడని చెప్పవచ్చు. మాష్టారుకి నిక్‌నేమ్ పెట్టడమనేది విద్యార్థుల జన్మహక్కు.

కాబట్టి ప్రభాకర్‌నిమాత్రం ఎట్లా విడిచిపెడ్తారు!

మొదటి రోజునే ప్రభాకర్‌కి 'దారాసింగ్' అని నామకరణం చేశారు.

మరునాడు ప్రభాకర్ క్లాసులోకి వచ్చేటప్పటికి 'దారాసింగ్' అని బోర్డుమీద తాటికాయలంత అక్షరాలలో రాసివుంది.

ప్రభాకర్ నవ్వుతూ తన సీట్లో కూర్చున్నాడు. ఒకసారి క్లాసంతా కలయచూసి 'ఎవరు రాశారోయ్?' అంటూ బ్లాక్‌బోర్డువైపు చూపించాడు.

ఒక్క విద్యార్థీ కిక్కురు మనలేదు.

'ఇంత పిరికివాళ్ళయితే మీరెందుకు పనికొస్తారోయ్! మనిషికి స్థైర్యం చాలా ప్రధానం. మనిషికి ధైర్యం రావాలంటే దారాసింగ్‌లా కండబలం వుండాలి.

'ఈదురో గోడా' అంటూ వుండే మీ శరీరాల్లో గుండెలు అపలు వుంటేగా! మీలాంటి వాళ్ళు దేశానికి ఎందుకూ పనికిరారు. జీవితంలో ముందుకి పోలేరు.'

క్లాసంతా ఇంకోసారి కలయచూసి మళ్ళీ ప్రశ్నించాడు ప్రభాకర్. 'రాసింది ఎవరోయ్?'

మరోసారి కిక్కురుమనలేదెవ్వరూ!

'సరె! ఎవరు రాసినా, చాలా మంచిపేరు రాశారు. మన దేశంలో బలానికి మరో పేరు 'దారాసింగ్.' ప్రతి మొగాడు దారాసింగ్‌లా తయారవడం చాలా ముఖ్యం. దారాసింగ్ ది సింహం గుండె! ఆ గుండె ఎట్లావచ్చిందనుకున్నారు! బాగా వ్యాయామం చేసి దేహదారుఢ్యం పెంచుకున్నాడు కాబట్టి 'హిందూస్థాన్ సింహం' అని బిరుదు సంపాదించాడు. మీరూ వున్నారు చూడండి! 'ఎవరు రాశారోయ్!' అని అడిగితే, సమాధానం చెప్పే దమ్ములు లేని చవటలు! ఇంకెందుకు పనికొస్తారోయ్ మీరు?'

మరోసారి క్లాసంతా నిశ్శబ్దం.

'సరె! ఎవరు రాసినా, నన్నే దృష్టిలో పెట్టుకుని రాశారనుకుంటాను. నిజమేనోయ్, దారాసింగ్‌లా దేహదారుఢ్యం వున్నవాడినే! మీ బోటి వాళ్ళని ఇరవైమందిని కలిపితన్నగలను! చిన్నప్పటినుంచి వ్యాయామం చేసిన శరీరం ఇది! మనిషికి వ్యాయామం చాలా అవసరమోయ్!'

ప్రభాకర్ మాటలు వింటూంటె విద్యార్థులకి వింతనిపించింది. ఒకరి ముఖాలొకరు చూసుకోడం మొదలుపెట్టారు. ఇంతవరకూ టీచర్లు 'బాగా చదువుకోండి, విద్య లేనివాడు వింతపశువు' అంటూ ఎంత సేపు చదువుగురించే చెప్పారుగాని 'కసరత్తులు చెయ్యండి, కండలు పెంచండి' అంటూ ఏ టీచరూ చెప్పలేదు.

చివరికి ధైర్యంచేసి ఒక విద్యార్థి నిలబడ్డాడు. 'మాస్టారూ! మమ్మల్ని కండలు పెంచమంటూ సలహాయిస్తున్నారు, కాని మనిషికి చదువు ముఖ్యంకాదా సార్!' విద్యలేనివాడు వింతపశువు అన్నారుకదా?'

ప్రభాకర్ నవ్వుతూ ఆ విద్యార్థి వైపు చూశాడు. 'ఫరవాలేదు, మీరందరూ ఉత్తపిరికివాళ్ళనుకున్నాను. మీలోనూ ధైర్యవంతులు వున్నారన్నమాట... సరె! నీప్రశ్నకి సమాధానం చెప్తున్నాను విను. నువ్వు చెప్పినట్లు 'విద్య లేనివాడు వింతపశువు' అన్నమాట నిజమే. మనిషికి విద్య ఎంతేనా అవసరం. విద్య తప్పకుండా వుండాలి. విద్యవలన మనిషిలో వికాసం కలుగుతుంది.'

'మరి కండలు పెంచమంటున్నారు కదా సార్?'

'అక్కడే పొరపడ్తున్నారోయ్! కండలు పెంచితే బుద్ధిబలం క్షీణిస్తుందనే అపోహ మనలో బాగా నాటుకు పోయింది. అది నిజం కాదు. కండబలానికి, బుద్ధిబలానికి ఎక్కడా సంబంధం లేదు. నిజం చెప్పాలంటే బుద్ధిబలం పెరగాలంటే కండబలం కూడా వుండాలి. 'చదువుకి వ్యాయామం ఎంతేనా అవసరం' అంటూ మహాత్మాగాంధీ అంతటివాడు అన్నాడు. మీకు కొన్ని ఉదాహరణలు చెప్తాను

వినండి ఇంగ్లీషు భాషలో అథారిటీ అనిపించుకున్న డాక్టర్ జాన్సన్ మహా బలశాలి. కొన్నేళ్ళక్రితం 'భారత శ్రీ' బిరుదు సంపాదించిన జనార్దనరావు అనే మన ఆంధ్రుడు ఎమ్ ఎస్ సి ప్యాసయి కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తూవుండేవాడు. అంత వరకూ దేనికి! నన్నే చూడండి! ఈ రోజుకి కూడా పొద్దున్నే లేచి రెండొందల దండేలు, నాలుగొందల బస్కీలు కొడ్తాను. అయినా నేను బి. ఎ ఫస్ట్ క్లాసులో ప్యాసయ్యాను. కాబట్టి కండబలంవల్ల బుద్ధిబలం క్షీణిస్తుందనే మాట వట్టి భ్రమ! బాగా చదువుతే బుద్ధిబలం వస్తుంది, బాగా వ్యాయామం చేస్తే కండబలం వస్తుంది. ఈ రెండూ మనిషికి ఎంతేనా అవసరం."

పిల్లలందరూ తన మాటలు శ్రద్ధగా వింటూండడం చూసి ప్రభాకర్ తృప్తి పడ్డాడు. ఇ.కోసారి కాసంతా కలయచూసి "ఇంతకీ అది ఎవరు రాశారో చెప్పే ధైర్యం వుందా లేదా? చెప్పకపోతే ఆ

రాసినవాడు వర్తి పి రి కి దద్దమ్మ అనుకోవలసి వస్తుంది' అ న్నా డు నవ్వుతూ.

ఠకీమని ఒక కుఱ్ఱాడు లేచి నిల బడ్డాడు. 'నేనే రాశాను సార్!'

నవ్వుతూ ఆ కు ఱ్ఱా డి వై పు చూశాడు ప్ర భా క ర్. 'గుడ్! ధైర్యంగా చెప్పినందుకు సంతోషం' మరుక్షణంలో సీరియస్‌గా ముఖం పెట్టి రుద్రుడైపోయాడు. 'రాస్కెల్! క్రమశిక్షణ లేకుండా ఇష్టంవచ్చినట్లు రాస్తావా? ఆ బ్లాక్‌బోర్డు నువ్వు రా య డ ం కో స ం పెట్టారను కున్నావా? ఎక్కు! బెం చె క్కు! స్టాండప్ ఆన్ ది బెంచ్! ఇంకోసారి ఇట్లా ఎవరేనా చేశారంటే వీపు చీరేస్తాను.'

ఆ రోజు సాయంత్రం స్కూలు విడిచిపెట్టినతర్వాత ఇంటికి వెడుతు న్నప్పుడు 'ఏమిటి మా స్టా రూ! కుర్రాళ్ళని కండలు పెంచమంటున్నా రుట?' అంటూ హాస్యం చేశాడు రామనాథంగారు.

ప్రక్కనేవున్న శేఖరం మాస్టారు కూడా 'మాస్టారూ! మీరుచెప్పినట్లు ఈ విద్యార్థులు కొంపతీసి నిజంగా కండలు పెంచడం మొదలెట్టే చచ్చా మన్నమాటే! ఇప్పటికే ఈ విద్యా ర్థుల్ని చూస్తూంటే చచ్చేంత భయం వేస్తోంది. వీళ్ళందరూ కండలుపెంచి ఒక్కొక్కడు ఒ క్కో పహిల్వాన్ అయ్యాడంటె, మనం ప్రాణాలమీద ఆశ వ దు కో వ చ్చు!' అ న్నా డు నవ్వుతూ.

సమాధానంగా న వ్వి వూ రు కున్నాడు ప్రభాకర్.

* * *

ప్రతి మనిషికి ఎప్పుడో ఒకప్పుడు పరీక్షాసమయం ఏర్పడుతుంది. ఆ పరీక్షలో నెగ్గుతే మనిషి వి లు వ నిలుస్తుంది. ఓడిపోతే ఆ మ ని షి విలువ అంతటితో సరి ఆ ప రీ క్షా సమయం రాకా తప్పదు, దా న్ని ఎదుర్కోకా తప్పదు.

ప్రతిరోజు లాగానే క్లా సు కి వచ్చాడు ప్రభాకర్. పాఠం మొద లెట్టబోతూ క్లాసులో ఒక క్రొ త్త కుర్రాడు వుండటం చూ శా డు. మి గ తా కుర్రాళ్ళకంటే ఒ డ్డు పొడుగు బాగా వున్నాడు. వయస్సు కూడా ఎక్కువే వుంటుంది.

ఆ కుర్రాడివంక చూస్తూ 'నువ్వు ఈ క్లాసేనా?' అంటూ ప్ర శ్ని ం చాడు.

'కాదు.'

'నీ పేరేమిటి?'

'సోములు'

'ఏ క్లాసు?'

'ఆరవ ఫారం'

'మరి ఇక్కడెందుకు కూ ర్చు న్నావ్?'

కనీసం నిలబడేనా సమాధానం చెప్పటంలేదు సోములు. పొ గ రు బోతుతనం ముఖంలో స్పష్టంగా తాండవిస్తోంది. 'నీ లెఖ్ఖేమిటి!' అన్నట్లు చూస్తూ 'నా కు ఇక్కడ

కూర్చోబుద్ధేసింది, కూర్చున్నాను' అన్నాడు నిర్లక్ష్యంగా.

'నీ క్లాసు కానప్పుడు ఇక్కడ కూర్చోకూడదు, వెళ్ళు.'

'వెళ్ళను'

నిర్ఘాంతపోయాడు ప్రభాకర్!

ప్రతి విద్యార్థి ప్రభాకర్‌వంకే చూస్తూ కూర్చున్నారు. 'మాస్టారు ఏమంటారా?' అనుకుంటూ.

తనకి ఇది పరీక్షాసమయం అని తెలుసుకున్నాడు ప్రభాకర్. తను ఈ పొగరుబోతుని ఇట్లాగే క్లాసులో వుండనిస్తే, విద్యార్థుల దృష్టిలో తనెంతైనా చులకనైపోతాడు.

'వెళ్ళవా?' ఇంకోసారి అడిగాడు ప్రభాకర్.

'వెళ్ళను' అదే పెడసరపు జవాబు

నెమ్మదిగా కుర్చీలోంచి లేచి సోములు దగ్గరికి వెళ్ళాడు ప్రభాకర్. సోముల్ని రెక్కపుచ్చుకుని బరబరా గుమ్మందగ్గరకి ఈడ్చుకొచ్చాడు.

సోములు కోపంతో చెయ్యెత్తాడు. ప్రభాకర్ ఆ చేతిని అట్లాగే పట్టుకుని, వూచి పుచ్చుకుని ఒక్క లెంపకాయ కొట్టాడు. ప్రభాకర్ కొట్టిన దెబ్బకి గుమ్మం అవతల నాలుగు అడుగుల దూరంలో పడ్డాడు సోములు.

ఎర్రగా కందిపోయిన చెంపని ఒక చేత్తో పుచ్చుకుని కళ్ళలో నిప్పులు కురిపిస్తూ లేచి నిల్చున్నాడు సోములు. 'నన్ను కొట్టావు కదూ? చెప్తానుండు నీ పని!' అంటూ గబగబా అక్కడినుండి వెళ్ళిపోయాడు.

ప్రభాకర్ ఏమీ జరగనట్టు తాపీగా వచ్చి, తిరిగి తన కుర్చీలో కూర్చున్నాడు. నిర్ఘాంతపోయి తన

వంకే చూస్తున్న కుర్రాళ్ళని ఉద్దేశించి 'ఏమిటోయ్, అట్లా చూస్తున్నారు? పుస్తకాలు తెరవండి' అంటూ పాఠం చెప్పడం మొదలెట్టాడు.

ప్రభాకర్ మాస్టారు సోముల్ని కొట్టాడన్న వార్త కార్చిచ్చులా క్షణంలో స్కూలంతా వ్యాపించింది. అందరి నోటంటా ఒకటేమాట!

'సోముల్ని కొట్టాడట! సోముల్ని!!'

ఈ వార్త విద్యార్థులకి ఎంత ఆశ్చర్యం కలిగించిందో, టీచర్లకి అంత భయం కలిగించింది.

హడలిపోతూ పరిగెత్తుకొచ్చారు రామనాథం మాస్టారు, శంకరం మాస్టారు క్లాసులో తాపీగా పాఠం చెప్పుకుపోతున్న ప్రభాకర్‌ని పిలిచి 'ఏమిటి మాస్టారూ! ఇంతపని చేశారేమిటి?' అంటూ ఆదుర్దాగా ప్రశ్నించాడు రామనాథం మాస్టారు.

'సోముల్ని ఎందుకు కొట్టారు మాస్టారూ! వాడి విషయం మీకు తెలియదు' శంకరం మాస్టారిలో కూడా చెప్పలేనంత ఆదుర్దా.

'సోములు ఎవరనుకున్నారు మాస్టారూ! ఆ రౌడీ రంగడికొడుకు. చాలా పొరపాటుచేశారు, ఇప్పుడేం కొంప మునుగుతుందో!'

'ఆ రంగడు పచ్చినెత్తురు త్రాగే రకం మాస్టారూ! ఇప్పుడేం గొడవ జరుగుతుందో.'

వీళ్ళ ఆదుర్దా చూస్తుంటే ప్రభాకర్‌కి నవ్వొచ్చింది. 'అట్లా భయపడుతున్నారేమిటి సార్! పిచ్చిపిచ్చి వేషాలేస్తే ఒక దెబ్బ వెయ్యద్దంటారా?'

'మీకు తెలియదు మాస్టారూ! ఆ రంగడు తెగించిన రౌడీ వెధవ! ముందువెనుక చూడడు. పెద్దలకి గౌరవం ఇవ్వడమనేది వాడి జన్మలో లేదు ఇప్పుడు మీ మీద ఏ అత్యాచారం చేస్తాడో?' రామనాథం గారికి ఒక్క ఒణుకే తరువాయి.

'వాడి ముఖం, వాడేంచేస్తాడు! మరేమీ భయంలేదు, మీరు వెళ్ళిరండి' అంటూ తిరిగి క్లాసులోకి వెళ్ళిపోయాడు ప్రభాకర్.

స్కూలు విడిచి పెట్టిన తర్వాత, ప్రతిరోజులాగానే ఆ రోజు కూడా కొంతమంది టీచర్లతోబాటు ఇంటికి బయలుదేరాడు ప్రభాకర్. ప్రభాకర్‌తోబాటు నడుస్తున్నారన్నమాటేగాని టీచర్ల మనసంతా రంగడి మీదే వుంది

రామనాథంగారి ఇంటి సందు మలుపు తిరిగారు, అంతే.

రామనాథం ఇంటిముందు కాలభైరవుడిలా నిలబడి వున్నాడు రంగడు కళ్ళలో నిప్పులు కురిపిస్తూ.

రంగడి ఉగ్రస్వరూపం చూసిన టీచర్లు ఒక్కసారి బ్రేక్ పడిపోయినట్లు నిలబడి పోయారు 'అడుగో రంగడు!' అంటూ ఏక కంఠంతో ప్రభాకర్ వైపు తిరిగి 'త్వరగా ఇక్కడినించి వెళ్ళిపొండిమాష్టారూ!' అంటూ గాబరాపడిపోతూ చెప్పారు.

ప్రభాకర్ కాస్తంతయినా తొణకలేదు. 'పీడేనా రంగడంటే ! తస్సదియ్యా ! కండలు బాగా పెంచి ఎనుబోతులా వున్నాడే!' అన్నాడు. నవ్వుతూ.

రామనాథంగారు గాబరాగా ప్రభాకర్ చెయ్యి పుచ్చుకొని 'చూడండి ప్రభాకర్ ! ఇక్కడ ఒక్క క్షణంవున్నా ప్రమాదం. నెమ్మదిగా వీడు పోయిన తర్వాత వద్దాం పదండీ' అంటూ అక్కడనించి తోసి కెళ్ళడానికి ప్రయత్నించాడు.

'భలేవారండీ మాస్టారూ !' అంటూ ఇంకోసారి నవ్వాడు ప్రభాకర్. 'ఈ ఎనుబోతుకి భయపడి పారిపోదా మంటున్నారా ? మీ కందరికీ అంత భయమైతే యిక్కడే వుండండి' అంటూ టీచర్లు ఎంత వారిస్తున్నా ముందరికి నడిచాడు.

ఎదురుగా వస్తున్న ప్రభాకర్‌ని చూపిస్తూ 'పీడే అయ్యా ! ప్రొద్దున కొట్టాడు' అంటూ చెప్పాడు, రంగడి ప్రక్కనేవున్న సోములు.

వీళ్ళ వునికే గమనించనట్లు సరాసరి తన ఇంటివైపు వెళ్ళాడు ప్రభాకర్.

'ఏయ్! పంతులూ !' అంటూ గర్జించాడు రంగడు. ప్రభాకర్ వంక నమిలి మింగేటట్లు చూస్తూ.

మెట్లు ఎక్కబోతున్న ప్రభాకర్ తిరిగిచూసి 'ఏమిటి ?' అన్నాడు నిర్లక్ష్యంగా.

తననిచూసి ఊరంతా గడగడలాడుతుంది ! అట్టాంటిది ఒక బడి

'రంగనాథంగారికి నన్ను పరిచయం చెయ్యమని నిన్ను డజను సార్లు రిక్వెస్ట్ చేసినా నువు మాట్లాడవేం ?'

'రంగనాథంగారు నిన్ను అతనికి పరిచయం చెయ్యొద్దని డజను న్నరసార్లు రిక్వెస్ట్ చేశాడయ్యా.'

పంతులు తనని ఇంత నిర్లక్ష్యంగా చూస్తాడా ?

రంగడికి ఎక్కడలేని కోపం వచ్చింది. ఒకడుగు ముందుకువేస్తూ 'నా కొడుకుని కొట్టావుటగా ?' అన్నాడు కరకుగా.

ప్రభాకర్ ఏమాత్రం తొణకలేదు. నవ్వుతూ సోములువంక చూసి 'ఏమోయ్ ! మీ నాన్నని పిల్చుకొచ్చావన్నమాట ?' అన్నాడు.

'నా కొడుకుని ఎందుకు కొట్టావ్ ? ఎవడిచ్చాడు ! నీకీ అధికారం ?' అంటూ ఇంకో అడుగు

ముందుకు వేశాడు రంగడు, గుడ్లు రిమి చూస్తూ.

అప్పటికే ఆ వీధిలో జనం గుంపులుగా జేరారు. దూరం నించి ఏం జరుగుతుందోనని చూస్తూ నిలబడ్డారు.

మరో దిక్కున టీచర్లందరూ నిలబడ్డారు, 'ఇవ్వాళ ప్రభాకర్ కి మూడింది' అనుకుంటూ.

అవును మరి! ఇంతవరకు రంగడిని ఎదిరించిన మానవుడు ఆ వూళ్ళోనే లేడు!!

'నా ఉద్యోగం నాకు అధికారం ఇచ్చింది బాబూ! కుర్రాడు తప్పు చేస్తే శిక్షించడం నా విధి' తాపీగా జవాబు చెప్పాడు ప్రభాకర్.

'నా కొడుకు ని కొట్టడానికి నువ్వెవడివిరా యెదవా! నీడొక్క చీరేస్తాను' అంటూ ఇంకో అడుగు ముందుకు వేశాడు రంగడు.

మొదటిసారిగా ప్రభాకర్ ముఖంలోకి కోపం ప్రవేశించింది. 'ఏమోయ్! మాటలు జాగ్రత్తగా రానీ! పిచ్చి పిచ్చిగా మాట్లాడావంటే దవడ పళ్ళు రాల్తాయి' అంటూ రంగడివైపు ఒక డుగు వేశాడు.

'ఓరి నాయాలా! నన్నే కొడ్తానంటావురా?' అంటూ మితిమీరిన కోపంతో ప్రభాకర్ మీదకి విరుచుకుపడ్డాడు రంగడు.

అంతే!

ఒక్కక్షణం ఏమయిందో ఎవరికీ తెలియలేదు!

ఎవరు ఎవర్ని కొట్టారో అర్థం కాలేదు!!

కోపంతో వులిలా ప్రభాకర్ మీదికి దూకిన రంగడు మరుక్షణంలో చాపచుట్టలా నేల మీద పడ్డాడు!

ప్రభాకర్ నవ్వుతూ అట్లాగే నిలబడ్డాడు, 'ఏమోయ్ రంగన్నా! ఏమిటి అట్లా పడ్డావ్? లేలే! ఇంకోసారి ప్రయత్నించు!'

జీవితంలో మొదటి సారిగా దిగ్భ్రమ చెందాడు రంగడు! కాని అంతలోనే తేరుకుని ఒక్క వుదుటున లేచి, మరోసారి సింహంలా దూకాడు.

మీదకి వచ్చిన రంగడి చేతిని వొడుపుగా మణికట్టు దగ్గర పట్టుకున్నాడు ప్రభాకర్. తరువాత ఏమి చేశాడో తెలియదుగాని, రంగడు దూది పింజలా వెళ్ళి ఐదు గజాల దూరంలో దబ్బుమని పడ్డాడు, 'అబ్బా' అంటూ

'ఏం పహిల్వాన్! 'అబ్బా' అంటున్నావేమిటి? ఏమయింది? కండలు పెంచగానే సరికాదు రంగయ్యా! బుర్రకూడా వుండాలి. లే లే! ఇంకోసారి ప్రయత్నించు.' ప్రభాకర్ ముఖంలో అదే నవ్వు

కాని లేచే స్థితిలో వుంటేగా రంగడు!

ఒక క్షణం ప్రభాకర్ వంకేచూసి, తరువాత నెమ్మదిగా అతి కష్టం మీద లేచాడు. తిరిగేనా చూడకుండా వెళ్ళిపోయాడు అక్కడనించి.

రంగడు వెళ్ళిపోగానే అందరూ ఒక్కసారిగా పరిగెత్తు కొచ్చారు. 'మిస్టర్ ప్రభాకర్! చాలా ఆశ్చర్యంగా వుంది! రంగడిని అట్లా బంతిలా ఎట్లా ఎగరేశారండీ?' అంటూ ప్రశ్నించాడు శంకరం మాస్టారు ఆశ్చర్యపోతూ.

ప్రభాకర్ నవ్వాడు 'దాన్నే 'జూడోటాస్' అంటారు మాస్టారూ! జూడో అని అదొకరకం కుస్తీపట్టు. నిజానికి రంగడికి నాకంటె పదిరెట్లు బలం వుంది. కాని ఏమి లాభం? ఎనుబోతుకి పులికంటే ఎక్కువబలం వుంది. కాని పులి ముందర ఎనుబోతు నిలబడ గలదా? ...సరే... సెలవిప్పించండి' అంటూ రామనాథంగారితోబాటు ఇంట్లోకి వెళ్ళిపోయాడు.

నెమ్మదిగా ఒక్కరొక్కరే వెళ్ళిపోవడం మొదలెట్టారు, ప్రభాకర్ని మెచ్చుకుంటూ. బడి పంతుళ్ళలో కూడా ఇంత ధైర్యవంతులు, బలశాలురు వున్నారా అనుకుంటూ ఆశ్చర్యపోయారు. ఏది ఏమైనా రంగడికి బాగా పరాభవం అయినందుకు అందరూ సంతోషించారు.

ఇంట్లోకి వెళ్ళిన ప్రభాకర్, పది నిమిషాల తర్వాత బయటకి వచ్చి సోములు ఇంకా అక్కడే నిలబడి వుండటం చూశాడు. 'సోములూ, ఇట్లారా' అంటూ పిలిచాడు.

బిక్కుబిక్కు మంటూ వచ్చాడు సోములు.

'చూడుబాబూ! మనిషి రౌడీగా ప్రవర్తించడంలో ఘనతేమీలేదు. మనిషికి ముఖ్యం చదువు, సంస్కారం. అవి లేని రోజున మనిషి జంతువుతో సమానం... వెళ్ళు! వెళ్ళి శ్రద్ధగా చదువుకో. నీకేమైనా తెలియక

పోతే వచ్చి నన్నడుగు, చెప్తాను... లేదు, నే నిట్లాగే వుంటానంటావో! సరె, నీ ఇష్టం. తరువాత నువ్వే బాధపడ్తావు. వెళ్ళిరా!"

మాట్లాడకుండా తలొంచుకుని వెళ్ళిపోయాడు సోములు.

తలుపులు మూసేసి ఇంట్లోకి వెళ్ళిపోయాడు ప్రభాకర్. సోములుతో ప్రభాకర్ మాట్లాడటం చూసిన రామనాథంగారు "ఏమంటాడు సోములు" అంటూ ప్రశ్నించాడు.

"ఏమంటాడు పాపం! తను తన్నులు తిన్నాడు. తన తండ్రి తన్నులు తిన్నాడు. అర్థంకాక ఆశ్చర్యపోతున్నాడు. ఇకపైన అయినా శ్రద్ధగా చదువుకోమని చెప్పాను."

"మీకు పిచ్చిగాని, వాడికి చదువేమిటి మాస్టారూ? ఆ రంగడు తను ఎట్లా తయారయాడో, తన కొడుకుని కూడా అట్లాగే తయారు చేశాడు."

"ఇట్లా అనకండి సార్! ఈ సోములు వంటి వాళ్ళే తరువాత మనస్సు మార్చుకుని చదువులో అందరినీ మించిపోతారు."

"అది మీ భ్రమ! పూర్తిగా చెడిపోయిన వాడు మళ్ళీ బాగుపడటం అనేది కల్లోమాట!"

"సోములు పూర్తిగా చెడిపోయాడని అనుకోను సార్! అతన్ని సరయిన దార్లో పెడితే, తప్పకుండా పైకి వస్తాడు."

"సరె! ప్రయత్నించండి" నవ్వుతూ అన్నారు రామనాథంగారు.

* * *

రాత్రి పది అయింది. ఏవో కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు రామనాథం, ప్రభాకర్.

ఇంతలో తలుపు దగ్గర చప్పుడయింది. "ఇంత రాత్రప్పుడు ఎవరొచ్చారా!" అనుకుంటూ వెళ్ళి తలుపు తెరిచాడు రామనాథంగారు.

బిలబిలమంటూ సోములు, ఇంకో పదిమంది కుర్రాళ్ళు ఇంట్లోకి వచ్చారు. ప్రతివాడి చేతిలో ఒక్కో కర్ర వుంది.

రామనాథంగారు వాళ్ళని చూస్తూనే హడలిపోయాడు! భయంతో పిచ్చిగా చూస్తూ అవాక్కయి అట్లాగే తలుపు దగ్గర నిలబడిపోయాడు!

ప్రభాకర్‌లో ఏ విధమైన మార్పు లేదు. వీళ్ళ వునికే గమనించనట్లు ఏదో పుస్తకం చూస్తూ కూర్చున్నాడు.

"మాస్టారూ!" నెమ్మదిగా పిలిచాడు సోములు.

"ఏమిటోయ్!" తలెత్తకుండానే అన్నాడు ప్రభాకర్.

"మీరు బయటకి వెళ్ళకండి మాస్టారూ! మిమ్మల్ని కొట్టాలనే ఉద్దేశంతో మా అయ్య ఐదుగురిని వెంటపెట్టుకుని వస్తున్నాడు. మీరు ఇంట్లోనే కూర్చోండి, వాళ్ళ పని మేం పడ్తాము."

తలెత్తి ఆశ్చర్యంగా చూశాడు ప్రభాకర్!

'అవును మాస్టారూ!' సోములు ప్రక్కనే వున్న రామారావు అనే కర్రాడు హుషారుగా చెప్పడం మొదలెట్టాడు. 'ఒక అరగంటలో వాళ్ళు వస్తున్నారు. సోములే వచ్చి మాకందరికీ చెప్పాడు. మీ ఒంటి మీద ఒక్క దెబ్బకూడా పడనీయ కూడదని మేమందరం వురుక్కుంటూ వచ్చాం మీరు చూస్తూకూర్చోండి మాస్టారూ! పచ్చడి క్రింద కొట్టి పంపిస్తాం!'

తను వింటున్నది 'కలా! నిజమా!' అనిపించింది రామనాథంగార్కి! గుడ్లప్పగించి అట్లాగేచూస్తూ నిల్చున్నాడు.

ప్రభాకర్‌కి నవ్వొచ్చింది. 'ఏం మాస్టారూ! ఇప్పుడే మంటారు? మా సోములు మంచివాడని ఒప్పుకుంటారా?' అన్నాడు నవ్వుతూ.

కుర్రాళ్ళయితే ఎంతేనా హుషారుగా వున్నారు. కర్రల్ని ఒళ్ళో పెట్టుకుని చతికిల పడ్డారు.

'అరేయ్ సోములూ! నువ్వు నేర్పిన కర్రసాము ఇవ్వాళచూపెడ్తా చూడరా!'

'నా కర్ర వజ్రాయుధంలా కనీసం మూడు తలలేనా పగలగొడ్తుంది చూసుకో!'

'ఏవయిందో తెలుసుకునే లోపే ఇద్దర్ని మట్టి కరిపిస్తాను చూస్తూ వుండండి!'

'అరేయ్! మా అయ్యమీద నేను కర్ర ఎత్తుతే బాగుండదురా! అందుకని మీలో ముగ్గురు మా అయ్యతో కలియబడి ఆయన్ని దూరంచేయండి. మిగతా వాళ్ళతో కలియకుండా చూడండి చాలు. ఈ లోపు మిగతా వాళ్ళని నేను పచ్చడిక్రింద దంచుతాం!' అంటూ తనప్లాను చెప్పాడు సోములు.

వీళ్ళ ఆర్భాటం చూసి నవ్వుతూ కూర్చున్నాడు ప్రభాకర్. నిర్ఘాంతపోయి చూస్తూ నిల్చున్నాడు రామనాథంగారు.

ఇంతలో 'అరేయ్! కొత్తపంతులూ!' అంటూ బయటనించి కేక వినపడింది.

ఠకీమని నిలబడ్డాడు సోములు. 'లెండిరా!' అంటూ తన కర్రని తీసుకున్నాడు. 'పదండిరా!' అంటూ తలుపు తెరచి బయటకి వెళ్ళాడు.

'ఎవడ్రా వాడు మాస్టార్ని 'అరేయ్ అని పిలిచింది?' అంటూ చేతిలోని కర్రని భుజంమీద పెట్టుకున్నాడు సోములు. 'వాడి తల పగలగొడ్తాను'

బయట ఐదుగురు కర్రల్తో నిలబడి వున్నారు. పెద్ద బాణా కర్ర పుచ్చుకుని, అందరి వెనకా నిలబడి వున్నాడు రంగడు.

తన కొడుకు, ఇంకా పదిమంది కుర్రాళ్ళతో రావడంచూసి నిర్ఘాంత

పోయాడు! తన్ని కొడుకే తన మీదికి తిరుగుతాడని కల్లో కూడా అనుకోలేదు.

"ఏందిరా సోములూ ఇది?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు రంగడు.

సోములు అదేమీ వినిపించుకోక, అందరి కంటె ముందు నిలపడ్డ వ్యక్తిని చూస్తూ 'ఇదిగో రాఘవులు! ఇప్పుడే చెప్తున్నాను! మాస్టారి ఒంటిమీద దెబ్బపడటానికి వీల్లేదు. మర్యాదగా వెడ్తారా వెళ్ళండి. లేకపోతే ఇవ్వాళ మీ అంతో మాఅంతో తేలాలి' అన్నాడు తీవ్రంగా.

'అంతే అంతే! ఇవ్వాళ ఏదో ఒకటి తేలిపోవాలి' అంటూ మిగతా కుర్రాళ్ళు కూడా తమ కర్రల్ని భుజాలమీదకి తెచ్చుకున్నారు, అవసరమయితే విసరడానికి తయారుగా.

అవాక్కయి పోయాడు రంగడు!

ఏమి చెయ్యాలో తెలియక అట్లాగే నిలబడిపోయారు, రంగడితో వచ్చిన ఐదుగురు!

'ఏంవయ్యా పంతులూ! నాకొడుకుని నామీదకే వుసికొల్పుతావా?' అంటూ కోపంగా ప్రశ్నించాడు రంగడు, అప్పుడే ఇంట్లోంచి బయటికి వచ్చిన ప్రభాకర్‌ని చూస్తూ.

'నేనేమీ వుసికొల్పలేదు' తాపీగా సమాధానం చెప్పాడు ప్రభాకర్. 'కొద్దో గొప్పో చదువుకున్నాడు కాబట్టి, నీలా కాకుండా నీ కొడుక్కి కొంత ఇంగితజ్ఞానం వుంది. నీకు తెలియకపోయినా, మాస్టార్లని ఎలా గౌరవించాలో నీ కొడుకు తెల్సుకోగలిగాడు.'

ఏంచేయాలో తెలియక తికమక పడిపోయాడు రంగడు. చూస్తూ చూస్తూ తన కొడుకు మీదే కర్ర ఎత్తలేడు కదా!

కొంతసేపు తటపటాయించి చివరికి 'అరేయ్! సోములూ! యెదవా! నీకు నీ పంతులుమీద అంత గవరవంవుంటే, ఇందులోకి నన్నెందుకు దింపావురా యెదవా? యదవన్నర యదవా!' అన్నాడు కోపంగా సోములువంక చూస్తూ.

'పదండిరా పోదాం! ఆ పంతుళ్ళూ, ఈ యెదవలూ కలిసి గంగలో దిగనీ, మధ్యన మనకి దేనికి!' అంటూ తన వాళ్ళని తీసుకుని వెళ్ళిపోయాడు రంగడు. పోతూ పోతూ వెనక్కి చూసి కొడుకుతో 'ఇంకోతూరి ఈ పంతుళ్ళమీద ఏమేనా చెప్పావంటే డొక్క చీరేస్తాను యదవా!' అన్నాడు కోపంగా చూస్తూ.

చేతిలోని కర్రని అవతలపారేస్తూ 'ఆ అవసరం రాదులే అయ్యా!' అన్నాడు సోములు నవ్వుతూ.

□□□